టాటా గ్రూప్ చైర్మన్ రతన్ టాటా ఆరోగ్యం విషమం

ముంబై : ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ సంస్థ చైర్మన్ రతన్ టాటా (86) ఆరోగ్య పరిస్థితి విషమించినట్టు తెలుస్తోంది. ముంబై లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ఆయన చికిత్స పొందుతున్నట్టు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ రాయిటర్స్ వార్తా సంస్థ బుధవారం పేర్కొంది. రతన్ టాటా అస్వస్థతకు గురై బ్రీచ్ కాండీ ఆస్పత్రిలో చేరారంటూ సోమవారం వార్తలు వచ్చాయి. దీనిపై ఆయన అధికారిక ఎక్స్ ఖాతాలో తాను బాగానే ఉన్నానని, ఆందోళన అవసరం లేదని పేర్కొన్నారు. వృద్ధాప్య సంబంధ రుగ్మతలను పరీక్షించుకుంటున్నట్టు చెప్పారు. రూమర్ల వ్యాప్తి పట్ల ప్రజలు, మీడియా సంయమనం పాటించాలని కోరారు.

AVANSE FINANCIAL SERVICES LTD
కార్యాలయ చిరునామా : నెం.309, 2వ అంతస్తు, బీ సెబీ సెంటర్ పూనమల్లి హై రోడ్, మారుతీ కాపిటో షోరూమ్ ఫైన, కిల్‌పాక్, చెన్నై - 600010

RPAD/ స్పీడ్ పోస్ట్/ కొరియర్ ద్వారా

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(2) కింద నోటీసు.

Ref.No.AFSL/SARFAESI/ HYD/E04207 & HYDCE00145718 తేదీ: 09 అక్టోబర్, 2024

దిగువవారికి,

1. శ్రీ జైలాల్ ఎద్ముకేసనల్ సొసైటీ, నెం.3-43/ఏ/2(పాతది), 35-3-901(కొత్తది), అరుణోదయ కాలనీ, గోపాల్‌పూర్, హన్మకొండ, తెలంగాణ.
2. నర్రజ్ఞ ఎద్ముకేసనల్ సొసైటీ, నెం.3-43/ఏ/2(పాతది), 35-3-901(కొత్తది), అరుణోదయ కాలనీ, గోపాల్‌పూర్, హన్మకొండ, తెలంగాణ
3. తుమ్మ వంశీ, నెం.55-4-66/1, భీమారం, హన్మకొండ-506001
4. రీగల భవత్ కుమార్, నెం.55-4-742/1, భీమారం (గ్రామం, (వతిష్ఠ ఎన్‌క్లేవ్), హనుమకొండ మండలం, వరంగల్ సిటీ & (అర్బన్) జిల్లా
5. మెుర్రి కుమారస్వామి, నెం.55-4-406/1/ఏ, (క్ర.సం.142, 143 ఏ/2 మరియు 145/ఏ1, భీమారం గ్రామం, హనుమకొండ మండలం, వరంగల్.
6. కొక్కరకొండ రవి, నెం.3-43/ఏ/2, బ్యాంక్ కాలనీ, గోపాలపురం, హన్మకొండ, విద్యారణ్యపురి, వరంగల్, తెలంగాణ
7. బోడకుంట్ల రాజేకుమార్, నెం.3-4-191, న్యూ రాయపుర, హన్మకొండ, వరంగల్, తెలంగాణ.
8. కురెర అనూష దీక్షి, నెం.10-141, విజయపురి కాలనీ, రోడ్ నెం-1, స్పైసీ పాడ్ దగ్గర, ఆర్.కె.పురం, కొత్తపేట, హైదరాబాద్, సరూర్‌నగర్, కె.వి.రంగారెడ్డి.
9. కట్టెర సుస్మిత దేవి, నెం.3-8-120, రెడ్డి కాలనీ రోడ్ నెం-1, హన్మకొండ-506001
10. కొమ్మవలోయిన సొమ్మల్లు, నెం.32-4-19 జివిఫెహెడ్ భీమారం, వరంగల్, తెలంగాణ.
11. గోచరలోయిన శరబంధం, జంగాలపల్లి క్రాస్ రోడ్, ములుగు మండలం, ఇంటేరియా, వరంగల్, తెలంగాణ-506352

విషయం : తేదీ : 09-అక్టోబర్-2024 నాటికి మొత్తం రావల్సిన బకాయి రూ. 3,78,22,876/- (రూపాయలు మూడు కోట్ల డెబ్భై ఎనిమిది లక్షల ఇరవై రెండు వేల ఎనిమిది వందల డెబ్భై ఆరు మాత్రమే) మరియు రుణ ఖాతా నెం. HYD/E04207 & HYDCE00145718 కు సంబంధించి మీరు చెల్లించవలసియున్నది.

సర్/ మేడమ్,

1) మీ అభ్యర్థనమేరకు మీరు ఏర్పాటు చేసిన అవసరమైన పత్రములను Avanse Finance Services Ltd. వారికి సమర్పణ చేసినారు. తదుపరిగుండగా అన్ని అవసరమైన పత్రములను Avanse వారు దృష్టిలుంగా పరిశీలించిన తరువాత తేది : 19.02.2018 నాటి రుణ ఒప్పందములు నిబంధనలు అనుసరించి రుణఖాతా నెం.HYD/E04207 తో విద్యా సంస్థ రుణము క్రింద రూ.3,10,00,000/- (రూపాయలు మూడు కోట్ల పది లక్షలు మాత్రమే), రుణ ఖాతా నెం.HYDCE00145718 క్రింద తేది : 24.08.2020 నాటికి రుణమెుత్తములతో ECLG పథకములతో గ్యారంటీ ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ (GECL)తో రూ.56,49,000/- (రూపాయలు యాభై ఆరు లక్షల తొమ్మిది వేల మాత్రమే) మంజూరు చేసి మరియు మీ అందరికీ ఎమర్జెన్సీ హామీని కలిపించినారు.

2) రుణ ఒప్పందముల నిబంధనల ప్రకారం పైన తెలిపిన పేర్కొన్న గల మీరందరూ ఉమ్మడిగా మరియు విడిగా రుణ బకాయి మెుత్తమును వడ్డీ మరియు మంజూరైన ఉత్తర్వు నిబంధనలను అనుసరించి ఇతర ఛార్జీలతో చెల్లించవలసియున్నది. మీ రుణ ఖాతా వివరములు, రుణము యెుక్క ప్రయెాజనము మరియు రుణముల కొరకు సృష్టించిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ వివరములు ఈ క్రింది విధంగా ఉన్నవి.

క్ర. సం.	రుణ ఖాతా నెంబర్	రుణ మెుత్తం	రుణ ఒప్పంద తేది	వడ్డీ రేటు	తిరిగి చెల్లింపు షెడ్యూల్	నెలవారి వాయిదా మెుత్తము
1.	HYD/E04207	రూ. 3,10,00,000/- (రూపాయలు మూడు కోట్ల పది లక్షలు మాత్రమే)	19/02/2018	13.50% p.a. on Floating Basis	120 నెలలు	రూ. 4,72,050/-
2.	HYDCE 00145718	రూ.56,49,000/- (రూపాయలు యాభై ఆరు లక్షల తొమ్మిది వేల మాత్రమే)	24/08/2020	సొబుసు 14%	48 నెలలు	రూ. 1,93,069/-
రుణము/ సదుపాయము యెుక్క ప్రయెాజనము		1) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యెుక్క ఐడి, స్టూల్ యెుక్క మౌలిక సదుపాయముల అభివృద్ధి మరియు నిర్వాణము మరియు వర్కింగ్ కాపిటల్ ప్రయెాజనార్థం. 2) కోవిడ్-19 కారణముగా ప్రస్తుతము మార్చ్యం ఏర్పడినందున వాటిని అధికమించుటకు బిజినెస్ సైకిల్ మరియు క్యాష్ ఫ్లోస్ ప్రస్తుతమ్ము భాకాదారుల నుండి నిర్వహించుటకు గాను.				
రుణము తిరిగి చెల్లింపులు పొందుట కొరకు సెక్యూర్డ్ ఆస్తుల వివరములు మరియు ఇతర సంబంధిత బకాయిలు		జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వరంగల్ (రూరల్) మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ అధికార పరిధిలో వరంగల్ జిల్లా, హనుమకొండ మండలం, పెంబర్తి గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెం.179/ఏ3, ఏ4, ఏరియలో జి.పి. హెచ్ నెం.4-32 (పాతది)తో కలిగియుండి గ్రౌండ్‌ఫ్లోర్ మరియు 1వ అంతస్తులో కలిగియుండి భాగిప్రదేశంతో పాటు 9680 చ.గ.లు లేదా 8092.48 చ.మీ.ల విస్తీర్ణం గల భూమిలోని భవనము యావదాస్తి.				
CERSAI వివరాలు		సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఐడి : 400019100361 /400019099107. Charge Holder Name : Avanse Finance Services Ltd.				

3) అభ్యర్థనల మేరకు మీరందరూ సదరు రుణమును పొందియున్నారు, మీ బ్యాంక్ ఖాతాలో రుణ మెుత్తమును విడుదల చేసినారు.

4) Avanse Finance Services Ltd. పేరున మీ ద్వారా యజమానిగా గల క్రింద తెలిపిన స్థిరాస్తులను ప్రత్యేకంగా తనఖా సృష్టించి, రుణ బకాయి తిరిగి చెల్లించుట కొరకు మరియు రుణమును మీరు సెక్యూర్ చేసినారు.

స్థిరాస్తుల వివరణ

ఆస్తి 1 : వరంగల్ (రూరల్), జాయింట్ సబ్ రిజిస్ట్రార్ మరియు వరంగల్ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో మరియు వరంగల్ జిల్లా హనుమకొండ మండలం, పెంబర్తి గ్రామం మరియు గ్రామ పంచాయతి వద్దగల సర్వే నెం.179/23, ఏ4, ఏరీలో 9680.00 చ.గ.ఐ లేదా 8092.48 చ.మీ.ల విస్తీర్ణములో జిపిహెచ్ నెం.4-32 (పాత) కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగిన భాగి స్థలం **ఆస్తితో** అరిసిస్ భవనం యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** పెంబర్తి నుండి అంబాల జెట్టీ రోడ్డు, **దక్షిణం:** నాగపురి కనకలక్ష్మీ భూమి, **తూర్పు:** వర్ర రామిరెడ్డి భూమి, **పడమర:** కాలువ.

5. మీరోలు 1 నుండి 11 ఇంఎం లలో సదరు రుణాన్ని తిరిగి చెల్లించుటకు అంగీకరించారు, అయితే మీరందరు అంగీకరించిన నియమ నిబంధనలను ఉల్లంఘించినారు, మీరు రుణ ఒప్పందం యొక్క నియమ నిబంధనల పాటించడంలో విఫలమైనారు మరియు నిర్లక్ష్యం వహించారు. తదుపరి మీ చెల్లింపు భార్యతల/ ఇంఎం ల నిమిత్తం తిరిగి చెల్లింపు మ్యూనిటీస్/ డిస్‌బర్సుమెంట్ గడువు తేదీలలో దాఖలు చేసినప్పుడు అవి తిరస్కరించబడినవని మీ అందరికి తెలుసును.

6. Avanse నుండి ప్రాతఫూర్వకంగా మరియు మౌఖికంగా పలుమార్లు రిమైండర్లు మరియు అభ్యర్థనలు చేసినప్పటికి రుణ మెుత్తం చెల్లించడములో రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలు విఫలమైనందున రుణ ఒప్పందం క్రింద తెలిపిన తిరిగి చెల్లింపు నిబంధనలు ఉల్లంఘించినట్లయింది. మీరు నిరంతరం వైఫల్యాలకు పాల్పడుతున్న కారణంగా రుణగ్రహీతలైన మీరు అసలు రుణ మెుత్తాన్ని మరియు దానిపై వడ్డీని చెల్లించడములో విఫలమైనందున కాలానుగతంగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన ఆస్తి వర్గీకరణ సంబంధించిన ఆదేశాల/ మార్గదర్శకాలకు అనుగుణంగా సదరు రుణ మెుత్తం తేదీ, 10 ఏప్రిల్, 2022న నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది.

7. పైన తెలిపిన దానిదృష్ట్యా Avanse ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ వారు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద Avanse కు ఈ డిమాండ్ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా పూర్తి మరియు తుది చెల్లింపు తేదీ వరకు లెక్కింపబడిన కొనసాగుతున్న వడ్డీతో పాటు దిగువ తెలిపిన షెడ్యూల 1 నుండి 3లో మరింత వివరణాత్మకంగా తెలిపిన వివరాల ప్రకారం రుణ ఖాతాల నిమిత్తం తేదీ. 09 అక్టోబర్, 2024 నాటికి **రూ.3,87,42,250/- (రూపాయలు మూడు కోట్ల ఎనభై ఏడు లక్షల నలభై రెండు వేల రెండు వందల యాభై మాత్రమే)** మెుత్తం రుణ బాధ్యతలను తీర్చివేయుటకు సంబంధించి ఈ చట్టబద్ధమైన డిమాండ్ నోటీసు ద్వారా రుణగ్రహీతలను కోరడమైనది. మీరు, రుణగ్రహీతలు Avanse చే ఖర్చు చేయబడిన విధంగా అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొదలైన వాటితో పైన తెలిపిన రావలసిన బకాయి మెుత్తంపై ఒప్పంద రేటు వంతున పూర్తి మరియు తుది చెల్లింపు తేదీ వరకు లెక్కింపబడిన భవిష్య వడ్డీని కూడా చెల్లించుటకు ఉమ్మడిగా బాధ్యులై ఉన్నారు.

8. మీరందరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ఈ డిమాండ్ నోటీసు నిబంధనకు అనుగుణంగా పూర్తి మెుత్తం చెల్లించే వరకు తదుపరి వడ్డీ, అనుషంగిక వ్యయాలు, ఖర్చులు, చార్జీలతో పాటు పూర్తి మరియు తుది చెల్లింపు తేదీ వరకు లెక్కింపబడిన కొనసాగుతున్న వడ్డీతో పాటు దిగువ ప్రాతపూర్వక షెడ్యూల 1 నుండి 3లో మరింత వివరణాత్మకంగా తెలిపిన వివరాల ప్రకారం రుణ ఖాతాల నిమిత్తం తేదీ. 09 అక్టోబర్, 2024 నాటికి **రూ.3,87,42,250/- (రూపాయలు మూడు కోట్ల ఎనభై ఏడు లక్షల నలభై రెండు వేల రెండు వందల యాభై మాత్రమే) (రావలసిన మెుత్తంగా** తిరిగి చెల్లించడములో విఫలమైతే, మేము చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద మరింత వివరంగా తెలిపిన ప్రకారం, చట్టం క్రింద Avanse కు సంక్రమించిన విధంగా అన్ని లేదా ఏవేని పాక్షులను మేము వినియోగించుకుంటాము.

9. చట్టంలోని సెక్షన్13(13) నిబంధనల ప్రకారం మీకు తదుపరి తెలియజేయునది ఏమనగా, మీరందరు ఈ నోటీసులో తెలిపిన విధంగా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను/ స్థిరాస్తులను మరియు మీకు సొంతమైన మరియు మీకు చెందిన, మీ వృత్తిగత & పర్సనల్ హోదాలో కలిగి ఉన్న ఆస్తులను Avanse నుండి ముందస్తు ప్రాతపూర్వక సమ్మతి పొందకుండా అమ్మకం, లీజు లేదా తదితరాల బదిలీ చేయుటనుండి పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను/ స్థిరాస్తులను అమ్మడం లేదా వ్యవహారింపుట నుండి మీ అందరిని నిషేధించడమైనది/ నిరోధించడమైనది. చట్టంలోని సెక్షన్ 13(13)లో ఉన్న పైన తెలిపిన నిబంధనలు పాటించనట్లయితే చట్టంలోని సెక్షన్ 29 క్రింద అది శిక్షార్హమైన నేరమవుతుంది.

చట్టంలోని ఏదేని ఇతర వర్తించు నిబంధన క్రింద అనుసరిస్తూ భావించిని విధంగా పైన తెలిపిన రావలసిన బకాయి మెుత్తాన్ని వసూలు చేయుటకు తగిన కోర్టులు మరియు/ లేదా ట్రిబ్యునల్ సమక్షంలో అట్టి ఇతర చర్యలు లేదా లీగల్ ప్రొసీడింగ్స్ చేపట్టుటకు Avanse కు గల హక్కులు మరియు పరిహారాలకు ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

ఇందుకు సంబంధించి ఏవైన ఉత్తర ప్రత్యుత్తరాలను దిగువ తెలిపిన రిజిస్టర్డ కార్యాలయములోని అధీకృత అధికారికి అడ్రస్ చేసి పంపవలెను.

Avanse ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్,
ఇ వింగ్ 4వ అంతస్తు, ట్రైవ్ స్క్వేర్, అంధేరి-కుర్లా రోడ్, గందేవి, మరోల్ అంధేరి టస్ట్, ముంబయి, మహారాష్ట్ర-400059.

ముఖ్యం : Avanse ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, 3వ అంతస్తు, ది గ్రాండ్ బిల్డింగ్, రాజ్‌భవన్ రోడ్, చుంచిని స్టాటిక్ అపార్ట్‌మెంట్, సోమాజీగూడ, హైదరాబాద్, తెలంగాణ-500082.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద తదుపరి చర్య నివారించుటకు ఈ నోటీసు క్రింద డిమాండ్‌ను పాటించవలసిందిగా మీకు సూచించడమైనది. అది వ్యయాలు మరియు పరిణామాల ప్రకారం చేయవలసి ఉంటుందని మీకు తెలియజేయడమైనది.

Avanse ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, తరపున
అధీకృత అధికారి

షెడ్యూల్-1 (ఫైన రిఫర్ చేసిన విధంగా)
తేదీ. 09.10.2024 నాటికి రావలసిన బకాయి మెుత్తం వివరాలు
Loan Account No.HYD/E04207 & HYDCE00145718

వివరాలు	HYD/E04207	వివరాలు	HYDCE00145718
రావలసిన రుణ మెుత్తం	27769321	రావలసిన రుణ మెుత్తం	0
ఇఎంఐ గడువు మీరిన అసలు మెుత్తం	265065	ఇఎంఐ గడువు మీరిన అసలు మెుత్తం	5254768
గడువు మీరిన వడ్డీ	1119209	గడువు మీరిన వడ్డీ	1170659
బౌన్స్ చార్జీలు	97350	బౌన్స్ చార్జీలు	104629
పీనల్ చార్జీలు	469283	పీనల్ చార్జీలు	2486066
ఇతర చార్జీలు	5900	ఇతర చార్జీలు	0
రావలసిన బకాయి మెుత్తం	29726128	రావలసిన బకాయి మెుత్తం	9016122

Avanse ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ తరపున అధీకృత అధికారి

లాభసాటిగా వ్యవసాయం

● కోదండరెడ్డి హామీ ● రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతల స్వీకరణ

మనతెలంగాణ/హైదరాబాద్:రాష్ట్రంలో ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇస్తూ పంటల సాగును లాభసాటిగా మార్చేలా వ్యవసాయ రంగానికి మెరుగులు దిద్దుతామని వ్యవసాయ రైతు సంక్షేమ కమీషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వ్యవసాయ , రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ గా బుధవారం బీఆర్కే భవన్‌లో రైతుల మధ్య లాంఛనంగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ కమీషన్ పరిధికి సంబంధించి ఇందులో రెండు అంశాలు ఉన్నాయని అవి వ్యవసాయం, రైతు సంక్షేమం అని , ఈ రెండు చాలా ముఖ్యమైనవే అని తెలిపారు. రైతుకి ఒకప్పుడు సమాజంలో బాగా గౌరవం ఉండేదన్నారు. ఆరోజు ఇందిరాగాంధీ నాయకురాలుగా, దేశానికి ప్రధానమంత్రిగా ఉన్న ఆమె ,లాల్ బహదూర్ శాస్త్రి అనేక సందర్భాలలో రైతు దేశానికి వెన్నెముక అన్నం పెట్టే అన్నదాతగా చాలా విలువ ఇచ్చేవారని తెలిపారు. ఉన్నతాధికారి గ్రామానికి వస్తే రెండు చేతులెత్తి ఎదురు పడ్డ రైతులకు నమస్కరించే సాంప్రదాయం ఆరోజులలో ఉండేదని గుర్తు చేశారు.ఈ రోజు వ్యవసాయం చేస్తున్న రైతు తనకు గిట్టుబాటు ధర రాక పెట్టుబడి పెరిగి అనేకమైన ఆర్థిక సమస్యలను ఎదొర్కొంటున్నారన్నారు. ఈ సందర్భంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక సాహసోపేతమైన, ఆర్థికపరమైన నిర్ణయం తీసుకొని రెండు లక్షల రూపాయల రుణమాఫీని అమలు చేశారన్నారు. పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతున్న తరుణంలో వరిసాగులో రైతులకు మరింత ప్రోత్సాహం ఇస్తున్న ప్రభుత్వం సన్న వడ్లకు అదనంగా క్వింటాలుకు బోనస్ కింద 500 రూపాయలు ప్రకటించడం హర్షణీయం అన్నారు. రాబోయే వంటకాలానికి రైతు భరోసా కార్యక్రమం కింద అర్హులైన రైతులకి 7500 రూపాయలు ఆర్థిక సాయం కింద పెట్టుబడి సాయం చేయడం అనేది గొప్ప నిర్ణయం అని పేర్కొన్నారు. భారతదేశంలో వ్యవసాయ రంగానికి ఇంత పెద్ద ఎత్తున అండగా నిలబడి రూ.2లక్షలు పంటరుణాలు మాఫీ, ధాన్యానికి బోనస్, రైతు భరోసా వంటి పథకాలు అమలు చేయటం తెలంగాణ రాష్ట్రం ఒక్కటే అని , అందులోనూ ఇవి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తీసుకున్న గొప్ప నిర్ణయాలన్నారు.అయినప్పటికీ రైతులు ఇంకా ఆర్థికమైన ఇబ్బందుల్లో ఉన్నారని, సకాలంలో బ్యాంకుల నుంచి రుణాలు అందక ప్రైవేటు వ్యవస్థ నుంచి అప్పులు తీసుకొని అధిక వడ్డీలు కట్టలేక కొందరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు మన కళ్ళ ముందు ఉన్నాయన్నారు. ఈ క్లిష్ట సమయంలో ఒక ఆదర్శ రైతు రాష్ట్రంగా ముఖ్యమంత్రి రైతే రాజు అంటారని, ఆ స్థాయికి రైతాంగాన్ని ఆర్థికపరంగా తన కాళ్ళ మీద తాను నిలబడే పరిస్థితికి తీసుకురావడానికి ప్రయత్నం చేయడం, ఈ ప్రయత్నంలో భాగంగా వ్యవసాయం, రైతు సంక్షేమం కోసం ప్రత్యేకంగా కమీషన్‌ను ఏర్పాటు చేయడం దానికి తనను చైర్మన్‌గా నియమించటం పట్ల ముఖ్యమంత్రికి , ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నానని పేర్కొన్నారు.

బస్సు-ఆటో ఢీ

ఇద్దరు భవాని మాలధారుల దుర్మరణం

మన తెలంగాణ/జూలూరుపాడు: భద్రాది కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం కొమ్ముగూడెం గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు భవాని మాల ధారులు దుర్మరణం పాలైన సంఘటన బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. మణుగూరు డిపోకు చెందిన సూపర్ లగ్జరీ ఆర్టిసి బస్సు హైదరాబాద్ నుండి మణుగూరు వెళ్తుండగా, కొత్తగూడెం నుండి ఖమ్మం వైపు వెళ్తున్న ఆటోను ఎదురెదురుగా ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఇరువురు భవాని మాలధారులు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. ప్రమాదంలో ఆటో పూర్తిగా ధ్వంసమైంది. మృతి చెందిన వారిది పాల్వంచ మండలం జగన్నాధపురంకి చెందిన బానోత్ సంతోష్, గుగులోత్ మనోహర్‌గా గుర్తించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న జూలూరుపాడు సర్కిల్ సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రాణా ప్రతాప్ ఘటనకు గల కారణాలను సేకరించి, మృతదేహాలను కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రైతుల్ని వంచించింది కెసిఆరే!

● సన్నవడ్లకు బోనస్ ఇస్తామని హామీ ఇచ్చింది నిజం కాదా? ● హరీశ్‌రావుకు మంత్రి సీతక్క సూటి ప్రశ్న

మనతెలంగాణ/హైదరాబాద్: సన్నవడ్లకు బోనస్ ఇస్తామని గత ప్రభుత్వంలో కెసిఆర్ పాలకుర్తి సభలో హామీ ఇచ్చి రైతులను వంచిస్తే మీరు తొర్రూర్ సభలో బోనస్ గురించి ప్రశ్నించడం విడ్డూరంగా ఉందని మాజీ మంత్రి హరీశ్‌రావుపై రాష్ట్ర పంచాయ తీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అససూయ సీతక్క ధ్వజమెత్తారు. హరీష్ రావు వ్యవహార శైలి గురువింద నీతిని గుర్తుకు తెస్తుందని విమర్శించారు. బుధవారం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ రైతు రుణ మాఫీ, సన్నవడ్డకు బోనస్ అంశాలపై హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలకు గట్టిగా బదులిచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లలో చేయలేని రుణ మాఫీని మేము ఒకే పంట కాలంలో చేశామని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కన్నా లక్షన్నర మంది రైతులకు అదనంగా ఇప్పటికే రుణ మాఫీ చేశామని వివరించారు. 2018 నుంచి 2023 వరకు అంటే ఐదేండ్లలో లక్ష లోపు పంట రుణాలను ఆర్థిక మంత్రిగా వెలగబెట్టిన మీరు ఐదు విడతల్లో అరకొరగా రుణ మాఫీ చేశారని హరీశ్‌రావుకు చురకలు వేశారు. మీ లెక్కల ప్రకారమే 21.35 లక్షల మంది రైతులకు రుణ మాఫీ కోసం రూ.11,910 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారని, అయితే అది కూడా విడతల వారిగా చెల్లించడంతో, అది వడ్డీకే సర్దుబాటు అయ్యిందని మంత్రి సీతక్క అన్నారు. దీంతో రైతులు రుణ విముక్తులు కాలేదన్నది చాలా స్పష్టంగా ఉందని అన్నారు.

ఫీజు రియంబర్స్‌మెంట్‌పై మీది కపట ప్రేమ

పది నెలలుగా ఫీజు రియంబర్స్‌మెంట్ చేయలేదని విద్యార్థుల మీద కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావుపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.5 వేల కోట్లకు పైగా ఫీ బకాయిలు విద్యార్థులకు మీరు చెల్లించలేదని, మీరు ఫీ బకాయిలు చెల్లించకపోవడంతో కాలేజీ నుంచి ఇంటికి పంపిస్తే వసుపర్తి జిల్లాకు చెందిన లావణ్య అనే దళిత విద్యార్థిని తన దుస్థితిని ఏడుస్తూ వీడియో రికార్డు చేసి తన గుడిసెలో ఆత్మహత్య చేసుకున్న సంగతి మీరు మర్చిపోయినా, లావణ్య ఆర్తనాదం ఇంకా తెలంగాణ సమాజంలో మారుమోగుతూనే ఉందని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. వీటన్నింటిని ఓ సారి గుర్తు చేసుకుని, ప్రజా ప్రభుత్వంపై గుడ్డి విమర్శలు చేయడం మానుకోవాలని మంత్రి హితవు పలికారు.

రోడ్డు ప్రమాద బాధితుడికి ఎల్ఓఐ అందజేత

ములుగు మండలం జాకారం గ్రామానికి చెందిన మహమ్మద్ సాజిద్ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుచుండగా మంత్రి సీతక్క ప్రభుత్వం తరఫున మూడు లక్షల ఎల్ఓఐని బాధవారం బాధితుని తండ్రికి ఎండి అంకుష్‌కు మంత్రి సీతక్క సచివాలయంలోఅందించారు.

ఆదాయం పెంచే ప్రణాళికలతో రండి

అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హితవు

మన తెలంగాణ/హైదరాబాద్ : ధరలు పెంచకుండా, రాష్ట్ర ఖజానాకు ఆదాయం పెరిగే మార్గాలను అన్వేషించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులకు ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ఖజానాకు ఆదాయం పెంపు అంశంపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఖజానాకు ఆదాయం పెంచే అంశంపై నిర్దిష్ట ప్రణాళికతో అధికారులు సమావేశానికి రావాలని సూచించారు. గతంలో నిర్దేశించుకున్న ప్రణాళికలు వాటి ప్రగతిని నివేదించాలని సూచించారు. ఖీ కేజీలను అరికడుతూ ఆదాయం పంచేందుకు కమర్షియల్ టాక్స్ కమిషనర్, జాయింట్ కమిషనర్, విభాగాల అధికతలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. మద్యం దుకాణాల్లో ఎంఆర్‌పీకి న్నా అధికంగా రేట్లతో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. వాటిని అరికట్టేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని బలోపేతం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఖజానాకు ఆదాయం పెంచేందుకు వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, అందుకు ప్రత్యేకంగా ఉమ్మడి సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణా, పనుల ఎగవేతను కట్టడి చేయడానికి కమర్షియల్ టాక్స్, రోడ్లు, భవనాలు, ఇతర అధికారులు సమావేశమై ఓ నివేదిక రూపొందించాలని తెలిపారు. నిర్మాణాలు పూర్తి చేసి పెండింగ్‌లో ఉన్న రాజీవ్ స్వగృహ, గృహ నిర్మాణ శాఖ పరిధిలోని ఇళ్లను విక్రయించే అంశంపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇసుక రీచ్ ల ద్వారా ప్రభుత్వ ఖజానాకు గరిష్ట ఆదాయం సమకూరెందుకు ఏ చర్యలు తీసుకోవాలో సీనియర్ అధికారులు సమావేశమై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సూపరింటెండింగ్ ఇంజినీర్ సెక్షన్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్, కమర్షియల్ టాక్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రిజ్వి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాసకిషోర్, మైనింగ్ సెక్రటరీ సురేంద్రమోహన్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, హౌసింగ్ సెక్రటరీ బుద్ధ ప్రకాష్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

మంత్రులు, ఎమ్మెల్యేలకు సింఘ్వీ విందు

మనతెలంగాణ/హైదరాబాద్: రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన తరువాత అభిషేక్ మనుసింఘ్వీ మొదటిసారిగా బుధవారం హైదరాబాద్ వచ్చారు. ఈ సందర్భంగా శంషాబాద్ ఎయిర్‌పోర్టులో సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది, రాజ్యసభ సభ్యుడు అభిషేక్ మనుసింఘ్వీకి ప్రభుత్వ సలోదారు హర్షర వేణుగోపాల్ స్వాగతం పలికారు. తాజ్‌డెక్కన్‌